


# నవభూమి హైదరాబాద్

25 అక్టోబర్,2024 శుక్రవారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in




## అధికారులు సమన్వయంతో

# పని చేయాలి

- ❑ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి
- ❑ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 24:** పలు ప్రభుత్వ శాఖల అధికారులతో జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన శేరిలింగం పల్లి జోన్ స్థాయి సమన్వయ సమావేశానికి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గురువారం శేరిలింగంపల్లి జోన్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశానికి పోలీసు, ట్రాఫిక్, ఇంజనీరింగ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, అర్బన్ బయోడైవర్సిటీ, ఎస్ఆర్డీపీ, జలమండలి, హెచ్ఆర్డీసీఎల్, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్, స్ట్రీట్ లైట్స్, అర్బన్ బయోడైవర్సిటీ, ఆరోగ్యం, పారిశుద్ధ్యం సహా పలు విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పలు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. నానాటికీ పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ వాహనాల వినియోగం, ప్రజా సౌకర్యాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా కృషి చేయటం ద్వారా మరిన్ని సత్ఫలితాలు నమోదవుతా యన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివసించే ప్రాంతంగా ఐటీ పరిశ్రమలకు వేదికగా ఉన్నందున సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులను మరింతగా వేగవంతం చేయాలన్నారు. రహదారుల విస్తరణ, కూడళ్ల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, రహ దారులపై గుంతలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ప్రధాన రహదారులపై ఉన్న ఫుట్ పాత్‌ల ఆక్రమణలను తొలగించాలని, పాదచారుల భద్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధిని చేపట్టాలని సూచించారు. మంజీరా పైప్ లైన్ రోడ్డు నిర్మాణం, గంగారం హనుమాన్ దేవాలయం నుంచి అపర్ణ వరకు వంద ఫీట్ల రోడ్డు, శ్రీదేవి థియేటర్-అమీన్ పూర్ 150 అడుగుల రహదారి విస్తరణ సహా లింక్ రోడ్ల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని, అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగాలని పీఏసీ చైర్మన్ గాంధీ స్పష్టం చేసారు.

**ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలి:జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**

రహదారుల విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాల మార్పును వేగవంతంగా చేపట్టాలని శేరిలింగం పల్లి జోనల్ కమిషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి జంక్షన్‌లను మరింతగా విస్తరించాలని, ఉపయోగంలో లేని, ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న బస్సు షెల్టర్లను తొలగించనున్నామని తెలిపారు. లింగంపల్లి చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, లింగంపల్లి చౌరస్తా నుంచి కూకట్‌పల్లి వరకు సర్వీసు రోడ్డును నిర్మించాలని జోనల్ కమీషనర్ సూచించారు. పలు చెరువులలో మురుగు నీరు కలుస్తున్నందున డైవర్షన్ చానళ్ల ద్వారా డ్రైనేజీని మళ్లించాలన్నారు. దుర్గం చెరువు వాకింగ్ ట్రాక్‌పైకి డైనేజీ నీరు చేరి వాకర్లకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నందున తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. జలమండలి అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తరచూ లీకవుతున్న డ్రైనేజీలకు తక్షణ మరమ్మతులు పూర్తిచేసి సమస్య పునరావృతం కాకుండా చూడాలన్నారు. రామచంద్రాపురం-పటాన్ చెరు సర్కిల్, యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధిలో చెరువుల సుందరీకరణ, జంక్షన్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జడ్‌సీ సూచించారు. పాదచారుల సౌకర్యం కోసం నిర్మించిన ఫుట్ పాత్‌లపై నెలకొన్న ఆక్రమణలను జీహెచ్ఎంసీ, పోలీసు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో తొలగించి వాటిని పునరుద్ధరించాలన్నారు. పలు విభాగాల అధికారులు పూర్తిస్థాయి సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని చెప్పారు. ప్రధానంగా ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని, సమన్వయ సమావేశంలోని అంశాలపై తగు పురోగతిని నిర్ణీత గడువులోగా చూపించాలని, తరచూ సమీక్షల ద్వారా మరింత మెరుగైన పరిస్థితుల కల్పనకు కృషి చేయాలని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాదాపూర్ జోన్ డీసీపీ జయరామ్, శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని డిప్యూటీ కమీషనర్లు పి.ముకుంద్ రెడ్డి, సురేష్, మోహన్ రెడ్డి, సుల్తానా, పలు విభాగాల అధికారులు, ప్రభుత్వ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రూ.500 కోసం హత్య చేసిన కేసులో నిందితుడికి యావజ్జీవం

**రంగారెడ్డి జిల్లా-నవభూమిబ్యూరో:** రూ.500 కోసం ఓ మహిళను హత్య చేసిన నిందితుడికి న్యాయస్థానం జీవిత ఖైదు, రూ.10,000 జరిమానా విధించింది. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన షేక్ బడేమియా(25) 2021 నవంబరు 12న హయత్‌నగర్‌లోని ఓ మద్యం దుకాణం ముందు ఒంటరిగా ఉన్న మహిళ (35) దగ్గర కొంత నగదు ఉన్నట్లు గుర్తించి ఆమెకు మద్యం ఆశ చూసి పెద్దఅంబర్‌పేట సమీపంలోని నిర్జన ప్రదేశంలోని కాలువ దగ్గరకు తీసుకెళ్లి మద్యం తాగించి హత్య చేశాడు. రూ.500 దొంగిలించి శవాన్ని కాలువలోకి తోసేసి పారిపోయాడు. చివరికి నిందితుడు 2021 డిసెంబరులో నల్గొండజిల్లా చింతపల్లి పోలీసులకు చిక్కాడు.



## బోనస్ కింద

# రూ.358 కోట్లు విడుదల

- ❑ సింగరేణి కార్మికులకు నేడే (శుక్రవారం)దీపావళి బోనస్ (పిఎల్ఆర్ఎస్) చెల్లింపు
- ❑ బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల
- ❑ గత ఏడాది కన్నా ఇది రూ. 50 కోట్లు అధికం
- ❑ ఒక్కొక్క కార్మికునికి రూ.93,750 బోనస్ చెల్లింపు
- ❑ శుక్రవారం మధ్యాహ్నం కల్లా కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ
- ❑ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి-** దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ ను నేడు (శుక్రవారం) సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై సమీక్ష సందర్భంగా ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది. జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలిచ్చారు.

**ఈ నెలలో దీపావళి బోనస్ తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్ల చెల్లింపులు :**

కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,450లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆదేశాలపై సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని ఆయన పర్సనల్ ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కొట్లూరులో అర్హులైన లబ్ధిదారులకు డబల్ బెడ్రూంలు



**హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి–** కొట్లూరులో డబల్ బెడ్రూంలో అర్హులైన లబ్దారులకు ఇవ్వడం జరిగింది కానీ అక్కడ చూస్తే చాలా లోపాలు ఉన్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ ఫసి హుస్సేన్ ఆరోపించారు నాంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసిన కొల్లూరు లో డబల్ బెడ్ రూములు వాటర్ ట్యాంక్ గానీ ఎలక్ట్రిసిటీ పని గానీ మరి లిఫ్ట్ గాని ఓ చెడిపోవడం జరిగిందని ప్రభుత్వ ఆసుపత్రులు సౌకర్యం కూడా లేదని బస్సు సౌకర్యం మెహదీపట్నం నుండి కొల్లూరు వరకు బస్సుసౌకర్యం కల్పించాలని తెలంగాణ ఆర్టీసీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజనార్ కు వినతిపత్రం సమర్పించామని ఆయన తెలిపారు కనీస సౌకర్యాలు ప్రజలకు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు లబ్ధిదారులకు ఇల్లు ఇచ్చారని ఇక్కడ ఉండే పరిస్థితి లేదని కనీసం కల్పించాలని ఆయన కోరారు

# సూరారం కాలనీ , రాజీవ్ గృహకల్ప నుంచి బస్సు సర్వీసులను పెంచాలని కోరుతూ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు వినతిపత్రం





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజబుల్డ్" సభ్యులు ఎమ్మెల్యే కెపివివేకానంద్ ని కలిసి సూరారంకాలనీ , రాజీవ్ గృహకల్ప నుంచి సికింద్రాబాద్, బాలానగర్ ప్రాంతాలకు బస్సు సర్వీసులను పునః ప్రారంభించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజబుల్డ్" సభ్యులు మాట్లాడుతూ కరోనాకు ముందు సూరారం కాలనీ నుంచి సికింద్రాబాద్ వరకు 20 బస్సు సర్వీసులు నడిపే వారని, కరోనా తర్వాత కేవలం సూరారం కాలనీ నుంచి ఆరు బస్సు సర్వీసులను మాత్రమే నడిపిస్తున్నారని, దీనితో సూరారం కాలనీ, రాజీవ్ గృహకల్ప ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర అవస్తలు పడుతున్నారన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడుతూ సూరారం కాలనీ నుంచి గతంలో మాదిరిగానే ఆర్టీసీ బస్సు సర్వీసులను పునః ప్రారంభించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జి.అంజయ్య గౌడ్, జనరల్ సెక్రెటరీ నరేందర్ రెడ్డి, సభ్యులు సత్యం, యు.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు, పాలకులతో పాటు ప్రభుత్వ అధికారులు ఎంతో కీలకం

■ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హెచ్చరిక



**కుత్బిబుల్లాపూర్ అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి–** మున్సిపల్ కార్యాలయం సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్మాణ దశలో ఉన్న పనులపై, పెండింగ్ పనులను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు, పాలకుల తో పాటు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.చెత్త తరలింపులో నిర్లక్ష్యం వద్దుచెత్తను తరలించడంలో శానిటేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అన్ని చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు కలిగితే చర్యలు తప్పవు.

ఓపెన్ జిమ్ లను సక్రమంగా నిర్వహించాలి కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లలో ఇప్పటికే ఉన్న ఓపెన్ జిమ్, పార్కులను సక్రమంగా నిర్వహించడంతో పాటు నూతన ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలి. అదేవిధంగా పార్కుల్లో అవసరానికి అనుగుణంగా ఒకటి లేదా రెండు హై మాస్ లైట్లను ఏర్పాటుచేయడంతో పాటు ఉచిత మంజీరా నీటి కనెక్షన్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీలలో ప్యాచ్ వర్క్ పనులను వెంటనే పూర్తిచేయాలి.వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా కాలనీలలో తవ్విన సీసీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను తాత్సారం చేయకుండా వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలి. అదేవిధంగా ప్రగతి నగర్ స్మశాన వాటికలో బోరెవెల్, విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు వాటి నిర్వహణపై చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, ఇంచార్జ్ కమిషనర్ దిలీప్ కుమార్, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పది రోజుల్లో వెబ్సైట్ అందుబాటులోకి..

■ భవన నిర్మాణ కార్మికులకు సొంతింటి కోసం ప్రభుత్వానికి రాస్తాం

■ జై స్వరాజ్ పార్టీ డిమాండ్‌కు స్పందించిన లేబర్ కమిషనర్





**హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ లేబర్ కమిషన్ కు చెందిన వెబ్సైట్ గత మూడు నెలలుగా పని చేయకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం లేబర్ కమిషనర్ కృష్ణ ఆదిత్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రమాదవశాత్తు మరణం చెందిన వారు, సహజ మరణం చెందిన వారు, పాక్షిక వైకల్యం చెందిన వారు, శాశ్వత వైకల్యం చెందిన వారు తమ ఇన్సూరెన్స్ క్లెయిమ్లు చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని, కొత్తగా లేబర్ కార్డులు తీసుకోవడానికి, కార్డులు రెన్యువల్ చేసుకోవడానికి వీలు లేకుండా ఉందని కేఎస్ఆర్ గౌడ కమిషనర్ కు వివరించారు. సమస్యకు సానుకూలంగా స్పందించిన కృష్ణ ఆదిత్య వెంటనే చర్యలు తీసుకుంటామని, పది రోజుల్లో వెబ్సైట్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు 250 గజాల సొంత ఇంటి స్థలం లేదా డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని గత కొన్ని నెలలుగా జై స్వరాజ్ పార్టీ ఆందోళనలు నిర్వహిస్తున్న విషయాన్ని కమిషనర్ కు గుర్తు చేయగా త్వరలో జరిగే బోర్డు మీటింగ్ లో ఈ అంశం ప్రభుత్వం దృష్టికి తెస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మంతపురం శ్రీను, పార్టీ నాయకులు బెజ్గం సోమయ్య, రాయలూరి మధు, గ్యార వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ 24 నియోజకవర్గాలలో 150 డివిజన్లు



**హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి–** గ్రేటర్ హైదరాబాద్ 24 నియోజకవర్గలలోని 150"డివిజన్లు.1450బస్తీ లలో ఉండే మాల సామాజికవర్గం ప్రజలను 5"లక్షల పైగా తరలించే బాధ్యత ను ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ చైర్మన్. రాష్ట్ర కన్వీనర్. కో కన్వీనర్లు..బాధ్యత తీసుకున్నారు.. దానిలో భాగమే. ఈరోజు.ఎస్సీవర్గీకరణ వ్యతిరేకపోరాట యాక్షన్ కమిటీ.. ఆధ్వర్యంలో ఖైరితాబాద్ నియోజకవర్గంలోని తుమ్మల బస్తీ. బాలాపూర్, వీర్ నగర్ పలుమాలబస్తీ అధ్యక్షులు ఎస్.చెన్నయ్య . గంట మోహన్ రావు .మహేష్ . బాలాపూర్ స్థానిక పంచాయితీ సభ్యులు. త్యాగరాజు నర్సింగ్ రావు అధ్యక్షులు పలు మాల నాయకులు. సనత్ నగర్.. రాజు బాల్కమ్ పేట్ సురేష్.. బిట్ల నర్సింగ్రావు పలువురు నాయకులు గౌరవ చెన్నూర్ ఎమ్మెల్యే ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.. నియోజకవర్గములో ఉండే మండలాలు కాలనీలు, బస్తీలలో ఉండే మాల యువతీ. యువకులు మహిళ. విద్యార్థి. ఉపాధ్యాయ. కార్మిక సంఘాలను యువతీ యువకులను కుటుంబ సామెతంగా అందరిని సభకు తరలించే బాధ్యత తీసుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ ప్రత్యేక బాధ్యత తీసుకోవలని కోరరు ... .. వివిధ బస్తీ పెద్దలను మీ నియోజకవర్గం నుండి ఎక్కువ సంఖ్యలో తీసుకురాలవని కోరారు అందుకు మాల బస్తీ పెద్దలు......సానుకూలత వ్యక్తం చేశారు ఎస్సీవర్గీకరణవ్యతి రేక పోరాట యాక్షన్ కమిటీ చైర్మన్. మన్నే శ్రీధర్. స్టేట్. కన్వీనర్ పి బల్వంత్ రావు..కో కన్వీనర్. తాలూకా రాజేష్.గోకుల కళ్యాణ్.అంజలి బిట్ల నర్సింగ్. సహాదేవ్.శాస్త్రి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం





హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి- బంజారాహిల్స్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో టీజీవో ఉద్యోగుల జేఏసీ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం. హాజరైన ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జేఏసీ ప్రతినిధులు. ఉద్యోగుల సమస్యలపై కొనసాగుతున్న చర్చ

# అల్వాల్ డివిజన్ ఆదర్శనగర్ బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి

## అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 24:** అల్వాల్ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్ బస్తీలో మౌలిక వసతులు కల్పనకు సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు . గురువారం డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆదర్శనగర్ లో ఇంజనీరింగ్ ఏ ఈ అభిషేక్ రామారావు అధికారులతో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. బాక్స్ డ్రైన్ పనులను డ్రైనేజీ వ్యవస్థ వీధి విద్యుత్ దీపాలు అక్కడక్కడ వెలగడం లేదని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో మల్లేష్ గౌడ్ యాదగిరి గౌడ్ శరన్ గిరి ప్రేమ్ కుమార్ కాలనీవాసులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి పరామర్శ

**రాయపర్తి 24 అక్టోబర్ (నవభూమి) :** రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో ఆకారపు ఉపేంద్ర గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు .ఈకార్యక్రమం లో బిల్లా సుధీర్ రెడ్డి ,రంగు కుమార్ ,ఎండి నయిమ్, పూస మధు ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలను ఖండిస్తూ

# ఈశా హెూం స్కూల్‌కు మద్దతుగా నిలుస్తున్న తల్లిదండ్రులు





**హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి-** ఈశా హెూం స్కూల్ విద్యార్థి తల్లిదండ్రులైన వినోద్ జీవి రాధిక జీవి అక్టోబర్ 17న యామిని సత్య ఎం రాగిణి దంపతులు స్కూల్ పై చేసిన ఆరోపణను తమను ఎంతగానో బాధపెట్టాయని అన్నారు వాటి తీవ్రంగా ఖండిస్తున్నామని కూడా తెలిపారు ఈ ఆరోపణలు అసత్యాలని తెలుపుతూ తమ బిడ్డ లు ఈశాహెూమ్ లో స్కూల్లో ఎంత సురక్షితంగా ఆనందంగా ఉన్నాడని చెప్పారు ఈ స్కూల్ పిల్లలకు శ్రద్ధ చదువు చెప్పిన రాకుండా ఆలాగంగా ఎదిగే భారతమాతనాన్ని అందిస్తుందని నొక్కి చెప్పారు స్కూలు ప్రతిష్టను దెబ్బతీస్తూ పిల్లలు వారి తల్లిదండ్రులకు హాని కలిగించే విధంగా ఈ ఆమె దంపతులు తప్పుడు ఆరోపణలు వెనుక ఉన్న రాష్ట్రాలను వారు వెల్లడించారు అదే స్కూల్లో 2022 నుండి జూన్ 20 24 వరకు స్వచ్ఛందంగా వాలంటరీ ఎందుకు చేశారు ఆమెపై వచ్చిన పలు ఫిర్యాదులకు కారణంగా స్కూల్ నుండి తొలగించిన తర్వాతే ఈ అంశం ఎందుకు లేవనెత్తారని వారు ప్రశ్నించారు ఐదేళ్ల క్రితం జరిగినట్లు చెబుతున్న సంఘటన గురించి అధికారికంగా ఫిర్యాదు ఎందుకు చేయలేదని వారు ప్రశ్నించారు ఎవ్వరికి ఏమైనా సమస్యలుంటే చట్టాన్ని లేదా సమంతా అధికారుల సంపాదించిన తప్ప ఇలా నిరాదరమైన ప్రకటనలు చేయడం తగదని రాధిక వినోద్ జీవి దంపతులు పేర్కొన్నారు పాఠశాల భద్రత చీరలపై తమ నమ్మకాన్ని భక్తి పరుస్తూ ఈ ఆరోపణ విద్యార్థుల భవిష్యత్తుపై కలిగించే ప్రభావం వల్ల ఆందోళన వ్యక్తం చేశారు తగిన ఆధార్ లేని ఆరోపణ నమ్మవద్దని ఇటువంటి ఆరోపణలు ఇప్పుడు ఉన్న విద్యార్థులే కాకుండా ఇంతవరకు చదివిన విద్యార్థులు భవిష్యత్తులో కూడా తీవ్ర ప్రభావం చూపగలమని తల్లిదండ్రులు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమావేశంలో రాధిక వెన్నెల గాటి, పరిమళ నాగరాజ్, వినోద్ జీవి రాధిక జీవి తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు

## మాన్సూరాబాద్ - పాత పోచంపల్లి

# రోడ్డు పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు

- ఎంపీ ఈటెల రాజేందర్ ప్రత్యేక చర్యలు
- జిఎచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి





**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** శామీర్ పేటలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కార్యాలయం లో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నేతృత్వంలో పాత పోచం పల్లి రోడ్డు పునరుద్ధరణ కమిటీ సభ్యులు ఈటెల రాజేందర్‌ని కలిసి రోడ్డు పునరుద్ధరణకు సంబంధించిన పలు విషయాలను చర్చించడం జరిగింది

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులతో ఎంపీ ఈటెల రాజేందర్ ఫోన్లో మాట్లాడడం జరిగిందని పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణకు ఒక నెల రోజులు గడువు ఇవ్వాలని అటవీశాఖ అధికారులు కోరారని అన్నారు సిఆర్ఐడిఏ వ్యవసాయ క్షేత్రంలో ఎచ్ యం డి ఏ రేడియల్ రోడ్డు ఉందని అడ్డంగా ప్రహరీ గోడ నిర్మించారని పాత పోచంపల్లి రోడ్డులో రేడియల్ రోడ్డు 23వ నెంబర్ క్రింద నామకరణం గతంలో చేయడం జరిగిందని గుర్తు చేశారు పాత పోచంపల్లి రోడ్డులో సిఆర్ఐడిఏ వ్యవసాయ క్షేత్రానికి సంబంధించిన ప్రహరీ గోడ తొలగించి ఎన్ఓసి ఇవ్వాలని సిఆర్ఐడిఏ డైరెక్టర్ డా వినోద్ కుమార్ సింగ్ కి పలు విషయాలను వివరించి సిఆర్ఐడిఏ అధికారి ఐ. శ్రీనివాస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణకు సంబంధించిన విషయాల పై ప్రత్యేక చొరవ తీసుకొని ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకెళ్లి అట్టి రోడ్డు పునరుద్ధరణ పనులు చేయిస్తానని అన్నారు ఈ యొక్క పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణ అయినట్లయితే పోచంపల్లి నుండి వచ్చేటటువంటి 30 గ్రామాలకు, మన్సూరాబాద్ పరిసర 100 కాలనీలకు, కుంట్లూరు - పసుమముల - తట్టాన్నారం ప్రజలకు దాదాపు పది కిలోమీటర్ల మేరకు షార్ట్ కట్ అవుతుందని పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణ కమిటీ సభ్యులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, ఉట్టి అశోకప్ప, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు

# గుంతల మయంగా మారిన నవాబుపేట శంకర్‌పల్లి రోడ్లు

- పెంచుకొని అధికార యంత్రాంగం

**వికారాబాద్ అక్టోబర్ 23 నవభూమి జిల్లా ప్రతినిధి-** గుంతల మయంగా మారిన నవాబుపేట రోడ్లు పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు నవాబ్ పేట్ మండలానికి ఎంతో ప్రత్యేకత ఉంది. మైనింగ్ విషయంలో నవాబ్ పెట్ జిల్లాలోనే ప్రత్యేక స్థానం మండలం నుండి నిత్యం మైనింగ్ పేరిట కనిజ సంపద నిత్యం తరలిస్తూ కనీసం రోడ్లు వేయకుండా ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారు నవాపేట్ మరో కొకపేట అని ఎంతో మంది ఎన్నో సందర్భాలలో చెప్పారు.. కానీ వాస్తవానికి నవాపేట్ వెళ్తే మాత్రం మరో కొకపేట మాట అంటుంచితే... మారు మూల గ్రామంలో కూడా ఇంత దరిద్రంగా ఉండవేమో రోడ్లు అన్నట్టుగా ఉంది పరిస్థితి. నవాపేట్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అత్యంత ప్రమాదకరంగా తయారయ్యింది. ఆ గుంతలలో కనీసం కంకర వేసి పుడ్చినా ఎంతో మందిని ప్రమాదాల బారి నుండి కాపాడిన వారవుతారు.



ఇప్పటికైనాపాలకులు, అధికారులు స్పందస్తే బాగుంటుంది. రోజు వెళ్లే అధికారులు వల్ల కార్యాలయాలకు ఈ దారిలోనే వెళ్తారు. మండల కార్యాలయానికి సమీపంలోనే ఈ గుంతలుండటం గమనార్హం ఇప్పటికైనా సంబంధాధికారులు రోడ్డు మరమ్మతల్లి చేసి మైనింగ్ లారీలను రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు

## మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడను కలిసి పలు వినతి పత్రాలు,ఆహ్వాన పత్రాలు అందజేత





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ , అక్ట భారీ అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తానని, కాలనీలలో బస్తీలలో నెలకొన్న సమస్యలపై అధికారులతో మాట్లాడి సత్వర చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి కాలనీలు బస్తీల అభివృద్ధికి తోడ్పడతానని కూన శ్రీశైలం గౌడ్ ,హామీ ఇచ్చారు.

## ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నికైన ఆర్ లక్ష్మి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24: (నవభూమి ప్రతినిధి)** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ లో జరిగిన మహాసభలలో కుత్బుల్లాపూర్ మండలం షాపూర్ నగర్ లోని సంజయ్ గాంధీ నగర్ కు సంబంధించిన. ఆర్ లక్ష్మీ ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా తిరిగి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ తన పై నమ్మకంతో రాష్ట్ర కమిటీ లోకి తీసుకున్న రాష్ట్ర కమిటీ నాయకత్వానికి, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న కాలంలో మహిళా సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, మహిళ యొక్క సమస్యలపై నిరంతరం ప్రభుత్వంపై కొట్లాడి, మహిళా సమస్యలు పరిష్కారం చేయడం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు అదేవిధంగా దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటాల నిర్వహిస్తానని ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాల నిర్వహిస్తానని తెలిపారు దేశంలో రాష్ట్రంలో మహిళలపై చిన్నారులపై జరుగుతున్న దాడులకు అరాచకాలకు వ్యతిరేకంగా మహిళలందరూ ఉద్యమాలలో పాల్గొనాలని తెలిపారు మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లే విధంగా ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు.

## పరువు నష్టం దావా కేసులో దీపా దాస్ మున్షి నాంపల్లి కోర్టుకు..

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి పై బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై వేసిన పరువు నష్టం దావా కేసులో దీపా దాస్ మున్షి గురువారం రోజు నాంపల్లి కోర్టుకు వచ్చారు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ కూడా హాజరవడం జరిగింది



# హైదరాబాద్ ఫార్మా రాజధాని ఫార్మా రంగంలో టెక్నాలజీకి పెద్ద పీఠ ఫార్మా ఇండియా ఎక్స్ పో 2024

- హైదరాబాద్ ఫార్మా రాజధాని ఫార్మా రంగంలో టెక్నాలజీకి పెద్ద పీఠ ఫార్మా ఇండియా ఎక్స్ పో 2024 కార్యక్రమాన్ని అక్టోబర్ 24, 25, 26 తేదీల్లో హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా డాక్టర్ టీవీ నారాయణ (ప్రెసిడెంట్ ఎస్ ఈ ఎ ఆర్ ఫార్మా),













**ఖైరతాబాద్ అక్టోబరు 24 (నవభూమి ప్రతినిధి ),** ఫార్మా ఇండియా ఎక్స్ పో 2024 కార్యక్రమాన్ని అక్టోబర్ 24, 25, 26 తేదీల్లో హైదరాబాద్ లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా డాక్టర్ టీవీ నారాయణ (ప్రెసిడెంట్ ఏస్ ఈ ఎ ఆర్ఫా ర్మా), గౌరవ అతిథిగా వాసుదేవ్ రావు (వైస్ ప్రెసిడెంట్ ఇండియన్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్), విశిష్ట అతిథిగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి, గౌరవ అతిథిగా డాక్టర్ వై శ్రీధర్ రెడ్డి (ఎ 1 శాస్త్రవేత్త, బోస్టన్ విశ్వవిద్యాలయం) హాజరయ్యారు. ఈ ఎక్స్ పోలో 250 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. పలు కంపెనీలకు సంబంధించిన ఆవిష్కరణలను స్టాల్స్ లో చూపించారు.పలుప్రోడక్ట్స్,కుప్రశంసలుదక్కుతున్నాయి. ఈ కార్యక్రమం గురించి జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుంద్ర కుమారస్వామి మాట్లాడారు. ఈ స్టాల్స్ లో ఉన్న ప్రోడక్ట్స్, ఆవిష్కరణలు చూస్తుంటే ఫార్మా రంగంలో టెక్నాలజీ ఎంత ఎదిగిందో అర్థం అవుతూ ఉందన్నారు. ఇక హైదరాబాద్ ను ఫార్మా రంగంలో ఓ ల్యాండ్ మార్క్ గా మార్చడానికి అందరూ చేతులు కలపాలని సూచించారు. భారత క్రికెట్ రంగానికి సచిన్ టెండూల్కర్ ఎలాగైతే కవర్ పేజీలా ఉన్నారో.. భారత బయో ఫార్మా రంగానికి హైదరాబాద్ కవర్ పేజీగా మారిందన్నారు. ప్రపంచంలోనే ఫార్మా కంపెనీల క్యాపిటల్‌గా హైదరాబాద్ ను తీర్చిదిద్దడానికి అడుగులు పడుతున్నాయి, గత 30, 40 సంవత్సరాలుగా ఎన్నో ఫార్మా పరిశ్రమలు హైదరాబాద్ లో స్థాపించారని వివరించారు. ఆ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది ప్రాణాలను కాపాడాయి. వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. హైదరాబాద్‌ను ఫార్మా రంగంలో పెట్టుబడులకు స్వర్గధామంలా తయారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు కూడా ఉంది. జీనోమ్ వ్యాలీలోని వివిధ ఫార్మా కంపెనీల దిగ్గజాలతో మరిన్ని పెట్టుబడులు రాబట్టాలని పిలుపును ఇచ్చారు దుంద్ర కుమారస్వామి. ఈ రంగంలో కొత్త కొత్త ఆవిష్కరణలు కూడా చాలా కీలకమన్నారు. ప్రస్తుతం దేశీయ ఫార్మా రంగం వార్షిక టర్నోవర్ 6,500 కోట్ల డాలర్లు ఉండగా.. 2047 నాటికి 45,000 కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. నగరంలో దాదాపు 300 ఫార్మా కంపెనీలు ఔషధాలను తయారు చేస్తున్నాయి. ఇందులో చాలా కంపెనీలు అమెరికా, ఐరోపా దేశాలతోపాటు ఇతర అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. ఫార్మా రంగంలో మరింత అభివృద్ధిని సాధించాలంటే పర్యావరణ హిత పరిశ్రమలను నెలకొల్పాల్సిన అవసరం కూడా ఉందన్నారు దుంద్ర కుమారస్వామి.ఇండియన్ ఎగ్జిబిషన్ సర్వీసెస్ సీ ఈ ఓ స్వదేశ్ , మిలన్ ఐ ఈ సి జెనా ప్రాజెక్ట్ డైరెక్టర్, ముజీబుదిన్ సి ఈ ఓ క్లినోసోల్, డాక్టర్ ఎన్ కే. సెహగల్ సీనియర్ సలహాదారు ఐ ఈ సి డాక్టర్.వినయ్ సరికొండ సి ఈ ఓ జెనెసిస్ ఇన్ఫర్మేటిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆర్గనైజర్లుగా వ్యవహరించారు. ఎంతో అట్టహాసంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## ఘనంగా పిడికిటి గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు





**కూకట్ పల్లి, అక్టోబర్ 24, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిడికిటి గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు ఎస్ఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో గురువారం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు ఆయనను శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఫణీంద్ర, సీనియర్ నాయకులు మేకల మైకేల్,సంజీవరావు, మగ్దూం, బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, లక్ష్మీనారాయణ, గిరి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహణ, ముఖ్యఅతిథి : కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి- హయత్ నగర్ డివిజన్ లోని రాఘవేంద్ర కాలనీ సీనియర్ సిటిజెన్ సంక్షేమ సంఘం వారు నేషనల్ ఇన్నిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ గడ్డిఅన్నారం ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవం 2024 థీమ్ ప్రపంచానికి ఆయుర్వేద ఆవిష్కరణ లు వేడుకల్లో భాగంగా 24-10-2024 న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మరియు నేషనల్ ఇన్నిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి పి ప్రసాద్ ముఖ్య అతిథిలుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్ సంక్షేమ సంఘం సభ్యులు హరినాథ్ బాబు యాది రెడ్డి బుచ్చి రెడ్డి ఆయుర్వేద వైద్యులు రీసెర్చ్ ఆఫీసర్ డాక్టర్ సంతోష్ మానే, డాక్టర్ భార్గవి (ఎస్.ఆర్.ఎఫ్), డాక్టర్ సింధు(ఎస్.ఆర్.ఎఫ్), డాక్టర్ చంద్రమోహన్ (ఎస్ఆర్ఎఫ్) కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# అనుమతులు లేని పబ్‌ను మున్సిపల్ వెంటనే సీల్ చేయాలి

## పబ్ సంస్కృతికి స్వస్థి పలుకాలి

## నిజాంపేట్ పరిధిలో పబ్‌ను ఏర్పాటు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి: సతీష్ డిమాండ్







**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 24: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఒక్క పబ్ అనుమతులు లేవు ఒకవైపూ పోలీసులు కేసు నమోదు చేస్తుంటే మరొకవైపు గోల్డెన్ బరెన్"పబ్ ప్రారంభిస్తున్నారు. దీని ప్రారంభించడానికి మేయర్ డిప్యూటీ మేయర్ ఎలా వెళ్తారు? కార్పొరేషన్ పరిధిలో యువతను చెడగొట్టడానికి ఈ ప్రజా ప్రతినిధులకు ఇంకో పని లేదా, అనుమతులు లేని మరొక కంపెనీ తక్షణమే మున్సిపల్ పోలీస్ అధికారులు సీజ్ చేయాలని, అనుమతులు లేని పబ్బును ప్రజాప్రతినిధులు ఎలా ప్రారంభిస్తారు . ఇప్పటికైనా ఇలాంటి విషయ సంస్కృతి గల వ్యవస్థను కార్పొరేషన్ పరిధిలో నిషేధించాలి.. మున్సిపల్ పోలీస్ అనుమతులు లేకుండా ఈ పబ్బులు ఎలా కార్పొరేషన్ లో ప్రారంభిస్తున్నారు? ఇప్పటి కూడా మున్సిపల్ అధికారులు సరైన అనుమతులు లేని టేకిలా పబ్ నీ సీట్ చేయకుండా సహకరిస్తున్నారు? ఇప్పుడు గోల్డెన్ బ్యారెల్ పబ్ ఎలా ప్రారంభిస్తున్నారు? ఇవన్నీ కూడా మున్సిపల్ అధికారుల సహకారం వల్లనే వస్తున్నాయా? తక్షణమే ఈ రెండు సరైన అనుమతులు పబ్ సీజ్ చేయాలనీ బిజెపి మాజీ నాయకులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

# బాలే రమ్యకు ఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి 24 అక్టోబర్ (నవభూమి ):** రాయపర్తి మండలం బురహన్ పల్లి గ్రామానికి చెందిన బాలే ఎల్లయ్య కూతురు బాలే రమ్య సీట్ సంపాదించగా రమ్యని అభినందించి 10,000 రూపాయలుఆర్థిక సహాయం అందించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలోబురహన్ పల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ గొల్లపల్లి రమేష్, సీనియర్ నాయకులు ముంజాల రవీందర్, పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అపన్న హస్తంలా ఆదుకుంటుంది

- కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్





**కూకట్‌పల్లి, అక్టోబర్ 24, (నవభూమి ప్రతినిధి) :** ఆపద లో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అపన్న హస్తంలా ఆదుకుంటుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గం లోని వివిధ డివిజన్ లకు చెందిన సుమారు 15 మంది కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు రూ.5. 90 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను గురువారం కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నిరు పేదలకు వరమన్నారు. అనంతరం లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,బండి రమేష్ కి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య,కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విరుద్ధంగా సస్పెన్షన్.. బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం చైర్మన్‌కు ఫిర్యాదు: అకుల సతీష్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24:(నవభూమి ప్రతినిధి)** బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ధర్మారావుకి వరంగల్లో హనుమకొండ కలిసి సస్పెన్షన్ పై వివరించడమే కాకుండా నేను పార్టీ సిద్ధాంతంతో గత నాలుగు సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి నిజాంపేట్ కార్పొరేషన్లో పనిచేస్తున్న నాపై కొందరు పార్టీలో వ్యక్తులు కక్షపూరితంగా పార్టీ రాజ్యాంగం విరుద్ధంగా (ఆర్టికల్-25) జిల్లాకన్వీనర్మల్లారెడ్డిముగ్గురు గ్రామ కమిటీ అధ్యక్షులు అర్హత లేకున్నా ఎలాంటి నోటీసులు గాని, విచారణం జరపకుండా సస్పెన్షన్ చేయడంపై సవాల్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలు నిజాంపేట్ కార్పొరేషన్ పార్టీ కార్యక్రమాలు సంబంధించిన పూర్తి ఆధారంతో %ఠ% కక్ష కట్టి కొందరు ప్రయోజనాల కోసం చేసిన వ్యక్తులపై ఫిర్యాదు చేయడం జరిగింది. రాష్ట్ర క్రమశిక్షణ చైర్మన్ ధర్మారావు ఫిర్యాదుని పరిశీలించి, రాష్ట్ర అధ్యక్షులు వారితో చర్చించి పార్టీ నియమ నిబంధన ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ గత మూడు నెలల నుంచి నలుగురిని సస్పెండ్ చేయడం వల్ల పార్టీ నష్టపోవడం పై కూడా ఆలోచించాలని ఆకుల సతీష్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్, అరుణ్ రావు, చందు, ముఖేష్, శ్యామ్ కుమార్ రెడ్డి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్
- అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా, నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు : కార్పొరేటర్





**మల్కాజిగిరి నవభూమి 24 అక్టోబర్ :** మల్కాజిగిరి నియోజకవర్గం, మౌలాలి డివిజన్ పరిధిలోని సాధుల్లా నగర్ ప్రధాన రహదారిని గురువారం జిహెచ్ఎంసి ఏఈ మధురిమ,వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ మౌలాలి మాజీ డివిజన్ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు ఎంఎ కుద్దూస్ తో కలిసి పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ షాదుల్లా నగర్ లో ప్రధాన రహదారిపై నిత్యం 24 గంటలు డ్రైనేజీ నీళ్లు పారుతుండడం ఇది హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు . సంవత్సరాల తరబడి సమస్యలు తిష్ట వేసిన, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ అధికారుల పట్టించకపోవడాన్ని కార్పొరేటర్ తీవ్రంగా తప్పు పట్టారు. నిత్యం వేలమంది ప్రజలు ఈ రోడ్డు నుంచి వెళ్తారని, తాను కూడా నిత్యం ఇదే రోడ్డుని ఉపయోగిస్తున్నానని ప్రధాన రహదారులపై మురుగునీరు పారుతుండడం చూసి కూడా, ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని యూజీడి అధికారులని ఏమనాలో అర్థం కావడం లేదని వీరు చేస్తున్న తప్పుకు ప్రజలు తమ పనితీరును తప్పు పడుతున్నారని అన్నారు. తక్షణమే ఉన్నతాధికారులతో స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని అధికారులను హెచ్చరించారు.

# వికలాంగుల సంక్షేమమే ధ్యేయంగా

# వికలాంగుల కార్పొరేషన్‌లో భారీ మార్పులు

## ■ తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

**హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి–** లివికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య ముత్తీనేని అద్యక్షతన వికలాంగుల కార్పొరేషన్ లోలి జరిగిన లిఅత్యున్నత స్థాయి మేనేజ్ మెంట్ కమిటీ  మీటింగు లో అనేక సంక్షేమ మార్పులు చేస్తూ విప్లవాత్మకమైన  సంక్షేమ కార్యక్రమాలకి శ్రీకారం చుడుతూ బోర్డు పలు తీర్మానాలులి చేసింది ఈ తీర్మానాల తో  సామాన్య వికలాంగుల కి ప్రత్యేకించి గ్రామీణ, మారు మూల ప్రాంతాలలో సైతం నివసించే చివరి వికలాంగుడు వరకు లబ్ధి చేకూరేలా ప్రణాళికలు సిద్ధం చేశారు

నిన్న ఉదయం 11:30 నుండీ సాయంత్రం 8గంటల వరకు సుదీర్ఘంగా వికలాంగుల సంక్షేమ భవన్ లోని వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ఛాంబర్ లో మేనేజ్ మెంట్ కమిటీ మీటింగ్ జరిగిందీ

ఈ సమావేశము కీ మేనేజ్ మెంట్ కమిటీ చైర్మన్ %ు%కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య ముత్తినేని అద్యక్షత  వహించారు

ఈ సమావేశంలో కో ఆపరేటివ్ సొసైటి స్ ఆడిట్ సీఈవో మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరి,ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ డిప్యూటీ సెక్రటరి, మైనారిటీ సంక్షేమ శాఖ,%ాజ% సంక్షేమ శాఖ, బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ల లేదా కమిషనర్ల తరుపున వాళ్ల ప్రతినిధులుగా ఆయా శాఖ ల అధికారులు పాల్గొన్నారు

కార్పొరేషన్ చరిత్రలో కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన తర్వాత అతి తక్కువ సమయంలో నే మేనేజ్ మెంట్ కమిటీ సమావేశం జరగడం ఇదే మొదటి సారి

ఇప్పటి నుండీ ప్రతీ నెలలో ఒక సారి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసి వికలాంగుల సంక్షేమం కి నూతన ప్రయత్నాలు చేస్తాం అన్నారు (గత బిఆర్ఎస్ పాలనలో 10 ఏండ్ల లో రెండు సార్లు మాత్రమే ఇలాంటి సమావేశం జరిగిందీ)

ఈ సందర్భంగా వీరయ్య గారు మాట్లాడుతూ  లిగత 10లి ఏండ్ల లో వికలాంగుల పరికరాలకి బిఆర్ఎస్ ప్రభుత్వంలి లి64 కోట్లు కేటాయిస్తేలి లిమొదటి సంవత్సరం లోనే 50 కోట్లు కేటాయించిన గౌరవ నీయులు రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారులి %ు% లిడిప్యూటీ  సీఎం మల్లు భట్టి విక్రమార్క కి%ు%లి లివికలాంగుల, వయోవృద్ధుల, మహిళ , శిశు సంక్షేమ శాఖ %ు% పంచారాజ్ శాఖా మంత్రి వర్యులు  సీతక్క కిలి

లిరాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మందీ వికలాంగుల తరుపున ధన్యవాదాలులి లితెలియ జేశారులి

ఈ సమావేశం లో అనేక తీర్మానాలు అమోదం పొందాయి

ఎన్నికల సమయంలో మేము కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో వికలాంగుల హక్కుల చట్టం –2016 నీ సంపూర్ణంగా అమలు చేస్తాము అన్నాం దానిలో భాగంగా

లిదేశం లో నే మొదటి సారిగా బెంచ్ మార్క్ వైకల్యం (40%) కే ఇక నుండీ ఎయిడ్స్  అప్లియెన్సెస్ (వికలాంగులలి పరికరాలు) అందించే లా తీర్మానం చేశారు

1) వికలాంగుల కి ఎంతో ప్రతిష్టాత్మంగా అందించే

మోటరైజ్డ్ వాహనాలు (3 స్కూటర్లు) 40% వైకల్యం ఉన్న వాళ్ళకి కూడా అందించే విధంగా తీర్మానం చేశారు ( లిగతం లో %దీ=ా% కాలం లో 75% వైకల్యంలి ఉంటేనే ఇచ్చేవారు ఇది వికలాంగుల హక్కుల చట్టం –2 016నీ ఉల్లంఘన చేయడమే కాబట్టీ ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం హక్కుల చట్టాలను గౌరవిస్తుంది కాబట్టీ 40%కే ఇచ్చేలా మేము తీర్మానం చేశాం)

2) వికలాంగుల బ్యాటరీ వీల్ చైర్ లు కూడా 40% వైకల్యం ఉంటే అందించే విధంగా తీర్మానం చేశారు( లిగత బిఆర్ఎస్ లికాలం లో 90% వైకల్యంలి ఉంటేనే ఇచ్చారు)

3) లాప్టాప్ లను ఆర్థోపెడిక్ ల్ వికలాంగులకు ఇకపై ప్రొఫిసి నల్ కోర్సులలో డిగ్రీ %ు% ఆ పైనా ఉత్తీర్ణత లు (జనరల్ కోర్సులు) చదువుతున్న వారికి అందించేలా తీర్మానం చేశారు ( లిగత బిఆర్ఎస్ కాలం లో  పిహెచ్డి చదివి వారికి మాత్రమెలి ఇచ్చేవారు)

అంధ వికలాంగులకు 50%, వినికిడి లోపం ఉన్న వికలాంగులకు 51% మరియు ఆ పైన ఉన్న వారికి లాప్ టాప్ లు ఇచ్చే విధంగా తీర్మానం చేశారు ( లిగత బిఆర్ఎస్ కాలం లో 75%%ు% ఆ పైనా వైకల్యంలి ఉంటేనే ఇచ్చే వారు)

4) విద్యార్థి నేస్తం పేరుతో టాబ్ లను వైకల్యం ఉండి ఇంటర్ విద్యార్థులకు సైతం ఇచ్చే విధంగా తీర్మానం చేశారు (గత బిఆర్ఎస్ కాలం లో వీళ్ళకీ ఇచ్చేలి వారు కాదు)

5) లిలుయిస్ బ్రెయిలీ %ు% హెలెన్‌లి కిల్లర్ గిఫ్ట్ గా 5%+% స్మార్ట్ ఫోన్లు ను  10 %ష్ఠ% చదివే విద్యార్థులకు అందించే విధంగా తీర్మానం చేశారు ( లిగత బిఆర్ఎస్ కాలం లో కేవలము ఇంటర్ చదువుతున్న  ఎన్ హెచ్ విద్యార్థులకి మాత్రమే ఇచ్చేలి వారు)

6) కాలిపర్స్ %ు% ఆర్టిఫీషియల్ లింబ్స్ ను వికలాంగుల కి లైట్ వెయిట్ ఇంపోర్టెడ్ టెక్నాలజీ జోడిస్తూ అందించేలా తీర్మానం చేశారు (గత  కాలం లో జైపూర్ టెక్నాలజీ మాత్రమే వాడేవారు)

7)  మైక్రో సెల్యూలర్ రబ్బర్) లేప్రసి బాధిత వికలాంగులకు అందించడానికి తీర్మానం చేశారు (గత బిఆర్ఎస్ కాలం లో ఏమి అందించే వారు కారు)

8) బ్రెయిలీ కిట్స్ నీ  వైకల్యం ఉన్న వికలాంగ పాఠశాల విద్యార్థులు కి అందించడానికి తీర్మానం చేశారు (గతం లో  బిఆర్ఎస్ కాలం లో ఇవేమీ అందించే వారు కారు)

9) ఎస్సీ, ఎస్టీ, మహిళా వికలాంగులకు 33 శాతం రిజర్వేషన్ ఇస్తూ%ు% ఒకవేళ ఈ వర్గాల లబ్ధి దారులు లేని యెడల జనరల్ కేటగిరీ లబ్ధి దారులకి అందించేలా తీర్మానం చేశారు (గతం లో.బిఆర్ఎస్ కాలం లో జనరల్ కేటగిరీ కి మార్చకపోవడం వల్ల ఆయా లబ్ధి దారులు లేక కొన్ని చోట్ల నిరుపయోగంగా మిగిలిపోయాయి)

**పారా క్రీడా కారులకి అండగా**

రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు  రేవంత్ రెడ్డి  రాష్ట్రం లో క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతను%ు% ఇటి వల కాలములో పారా అథ్లెట్ జీవన్ జీ దీప్తి బ్రాస్ మెడల్  సాధించడం దృష్టిలో ఉంచుకొని పారా క్రీడాకారులకు %ు% నృత్య కళాకారులు అండగా ఉండే విధంగా, మరిన్ని విజయాలు సాధించడానికి వాళ్ళకి అవసరమయ్యే ఆధునిక పరికరాలకి 3లక్షల వరకు అందించే విధంగా %ు% వికలాంగులకి అందించే అన్నీ పరికరాలలో 5%రిజర్వేషన్ నీ పారా క్రీడాకారులకు కేటాయించేలా తీర్మానం చేశారు ( లిగత  బిఆర్ఎస్ కాలం లో ఇలాంటి ఆలోచన కూడాలి చేయలేదు)

**దివ్యంగా నేస్తం పేరుతో**

చదువుకొని వికలాంగుల జీవనోపాధి నీ పెంపొందించడం కోరకు, వారీ కుటుంబాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా హైద్రాబాద్ మెట్రో స్టేషన్ లకు %ు% జిల్లా కేంద్రాలలో బస్టాండ్ లకు దగ్గరలో నడుపుకొనే విధంగా 7 సీట్లతో కూడిన ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహనాలు ను అందించేలా తీర్మానం చేశారు ( లిగత  బిఆర్ఎస్ పాలనలో ఇలాంటిలి ఆలోచన చేయలేదు, ఉపాధి నీ పట్టించుకోలేదు)

**వ్యాపార ములో రాణించే విధంగా**

వికలాంగుల కుటుంబాలు స్వయం సమృద్ధిని సాధించి సమాజం లో గౌరవప్రధమైన జీవనము సాగించేలా, ఇతరుల పై ఆధారపడకుండా జీవనము కొనసాగించడాని కి ఎలక్ట్రిక్ మొబైల్ వాణిజ్య వాహనాలను అందించేలా తీర్మానం చేశారు ( లిగత బిఆర్ఎస్ లిపాలనలోలి  ఇలాంటి ఆలోచనలు చేయకపోవడం వల్ల ఎంతో మంది వికలాంగులు కుటుంబాలను పోషించలేక ఆత్మ హత్యలు చేసుకున్న సందర్భాలు చూశాం)

పైలట్ ప్రాజెక్టులుగా 15నీలి నీయోజక వర్గాలను ఎంచుకొని, ఆ నియోజకవర్గాలలో వికలాంగుల స్థితి గతులు పై పూర్తి స్థాయి అధ్యయనం చెసి %ాఫ్బతీఫ్ఆశీఅ వీశీసవ% లో చివరి వికలాంగుడి వరకు అవసరమైన ఉపకరణాలు అందించే విధంగా %ు% భవిష్యత్తులో ఈ కార్యక్రమం రాష్ట్రం అంతా విస్తరించేలా తీర్మానం చేశారు(గత %దీ=ా% లిఇలాంటి సోయి లేక పోను జల్సాలకు వికలాంగులలి పరికరాల సొమ్మును దుర్వినియోగం చేశారు)

**స్పెషల్ గ్రీవెన్స్‌లి (వికలాంగుల కి చేయూత పేరుతో)**

లిరాష్ట్రం లో ఉన్న వికలాంగుల సమస్యలనులి ఓకే చోట పరిష్కార మార్గం చూపేలా ప్రజా పాలన లో భాగంగా వికలాంగుల సంక్షేమ భవన్, మలక్ పేట్ నందు నెల లో రెండు సార్లు పిజికల్ గ్రీవెన్స్ నీ  ఏర్పాటు చేసేలా తీర్మాణం చేశారు

**వికలాంగుల చేంతకే పాలనా అందించే విధంగా**

ఆన్లైన్ పద్ధతి తో పాటు %ు%అన్నీ నియోజక వర్గాలలో లబ్ధి దారులని గుర్తించి, వారికి సహాయ ఉపకరణాలు అందించే విధంగా ప్రత్యేక శిబిరాలు నిర్వహణ చేయాలీ అని తీర్మాణం చేశారు(గత %దీ=ా% కాలం లో కేవలము ఆన్లైన్ పద్ధతి లో మాత్రమే దరఖాస్తులు స్వీకరించే వారు దీన్ని వల్ల రిమోట్ ప్రాంతాల %ు% చదువుకొని వికలాంగులకు  పట్టించు కాకుండా దరఖాస్తు ల స్వికరణ జరిగిందీ కాని మేము అనుసరించే పై పద్ధతి వల్ల అన్నీ వర్గాల వికలాంగుల ప్రయోజనాలు పరి రక్షించబడతాయి, లివికలాంగుల ఇంటి వద్దకే పాలన వస్తోంది )లి

వికలాంగుల కార్పొరేషన్ లో పనీ చేసే వికలాంగ ఉద్యోగులులి కి ప్రభుత్వము నుండీ రావాల్సిన ప్రయోజనాలపై సుదీర్ఘంగా చర్చించిన తర్వాత వారీకి






అనుకూలంగా లబ్ధి జరిగేలా తీర్మానం చేశారు ఇప్పటి నుండీ కార్పొరేషన్ పరిధిలో జరిగే అన్నీ రకాలలి సంక్షేమ %ు%సహకార కార్యక్రమాలను పూర్తి స్థాయి పారదర్శకత ఉండేలా ఆన్లైన్ పద్ధతి లో ఒక ప్రత్యేక పోర్టల్ నీ ప్రారంభించి, మారు మూల ప్రాంతాలలో ఉన్న వికలాంగుల  సైతం చూసుకునే విధంగా పాలనా అందించడానికి తీర్మాణం చేయటం జరిగిందీ ఇవన్నీ తీర్మానాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే కార్యాచరణ చేపట్టడం జరుగుతోంది ఈ మీటింగ్ లో కార్పొరేషన్ %జీవీణ% శైలజ,%+వీ% ప్రభంజన్ రావ్ లు పాల్గొన్నారు

## ఉద్యోగుల జేపీసీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి –** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సబ్ కమిటీ చైర్మన్ గా, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా , ప్రత్యేక ఆహ్వానితులుగా కె.కేశవరావు ఉంటారన్న సీఎం. దీపావళి తరువాత డిపార్ట్ మెంట్స్ వారీగా కేబినెట్ సబ్ కమిటీ సమావేశమవుతుందన్న సీఎం. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేసిన సీఎం. సమస్యల పరిష్కారానికి ఈ సమావేశం తొలి మెట్టు.. డీఏ ల విషయంలో రేపు సాయంత్రంలోగా నిర్ణయం ప్రకటిస్తామని హామీ ఇచ్చిన సీఎం. 317 జీవోపై కమిటీ నివేదిక సమర్పించిన నేపథ్యంలో కేబినెట్ లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపిన సీఎం.

# మచ్చ బొల్లారం మహాత్మా గాంధీ నగర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**పది లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులు ప్రారంభం**









**అల్వాల్, నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 24:** మచ్చ బొల్లారం డివిజన్ లో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నామని డివిజన్ స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చెప్పారు . గురువారం మహాత్మా గాంధీ నగర్ లో( ఎంజి నగర్) 10 లక్షల వ్యయముతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న డ్రైనేజ్ లైన్ వల్ల మచ్చ బొల్లారంలోని హిందూ స్మశాన వాటిక, ఏకలవ్య నగర్ నుండి వచ్చే లైన్ డ్రైనేజీ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన చెప్పారు . డ్రైనేజీ సమస్య ఉందని స్థానికులు మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేయడానికి 10 లక్షల రూపాయలను మంజూరు చేయించారని చెప్పారు. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఆయన తెలియపరచారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సృజయ్, మచ్చు బొల్లారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ స్థానిక నాయకులు రెడ్డి , శ్రీశైలం , శ్రీనివాస్ గౌడ్ , దేవేందర్ , వెంకటేష్ , సంపత్ యాదవ్ , శశాంక్ , వెంకటేష్ గౌడ్ , రైల్వే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరహరి , రాజయ్య , చెన్నయ్య , సత్యనారాయణ , నందు , నరేష్ , గోనయ్య పాల్గొన్నారు

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

- అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ గాంధీ
- ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 24:** శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. మాదాపూర్ జోన్ అడిషనల్ డీసీపీ జయరామ్, డిప్యూటీ కమీషనర్లు పి.ముకుంద్ రెడ్డి, సురేష్, మోహన్ రెడ్డి, సుల్తానా, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, అర్బన్ బయోడైవర్సిటీ, స్ట్రీట్ లైట్స్, జలమండలి, రెవెన్యూ విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, ఇతర విభాగాల అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే చర్చించారు.
ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ఫుట్ పాత్ ల ఆక్రమణలను తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలియచేశారు. పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలన్నారు. మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణం, శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. గంగారం హనుమాన్ దేవాలయం నుండి అపర్ణ వరకు లింక్ రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, లింక్ రోడ్ల నిర్మాణం, జంక్షన్లు, చెరువులు, పార్కుల అభివృద్ధి, సుందరీకరణ, వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించి నిర్వహణను మెరుగుపరచాలని చెప్పారు. కాలనీలలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, విద్యుత్ స్తంభాల స్థానభ్రంశంపై చర్యలు చేపట్టాలని, వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.

## రోడ్లపై వ్యభిచారాన్ని నిర్వహించే వారిపై

# కూకట్‌పల్లిలో ప్రత్యేక తనిఖీలు

- 31 మంది మహిళలు, నలుగురు ట్రాన్స్‌జెండర్ల గుర్తింపు





**కూకట్‌పల్లి , అక్టోబర్ 24, (నవభూమి ప్రతినిధి) :** రోడ్లపై వ్యభిచారాన్ని నిర్వహించే వారిపై కూకట్ పల్లి ఏసీపీ పరిధిలో గురువారం ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ నేతృత్వంలో ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి పోలీసులు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ బస్ స్టాప్, కేపి.హెచ్.బి మెట్రో సమీపంలో తనిఖీ లు నిర్వహించారు. ఈ తనిఖీలలో ముగ్గురు సీఐలు, ఏడుగురు ఎస్సైలు, ఇద్దరు ఏఎస్ఐలు, 36 మంది కానిస్టేబుల్ లు పాల్గొన్నారు. 31 మంది మహిళలు, నలుగురు ట్రాంజెండర్స్ ను గుర్తించినట్లు కూకట్ పల్లి ఎసిపి తెలిపారు. కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు, కేపి.హెచ్ బి పోలీస్టేషన్ పరిధిలో ఒక కేసు నమోదు చేశామని తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకుని కూకట్ పల్లి ఎమ్మార్వో సమక్షంలో బైండోవర్ చేసినట్లు తెలిపారు.

# ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులుగా మస్కు అరుణ ఎన్నిక

- మహిళలపై దాడులు, దౌర్జన్యాలు అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం, మస్కు అరుణ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24 (నవభూమి ప్రతినిధి):** అఖిల భారత మహిళ సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటి సభ్యులుగా మాజీ శాసనసభ్యులు దివంగత మస్కు నర్సింహా సతీమణి మస్కు అరుణ నియమితులయ్యారు. భద్రాద్రి కొత్తగూడెంలో మూడు రోజుల పాటు అఖిల భారత మహిళ సంఘం (ఐద్వా) రాష్ట్ర మహాసభలల్లో ఆమె నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలం అయ్యారని దుయ్యబట్టారు. మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నారనీ, అయినా వారు వివక్ష ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని, వారిపై జరుగుతున్న హింసను అరికట్టటంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళలపై లైంగిక వేధింపులు పెరిగాయన్నారు. 2014 ముందు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ధరలు పెంచుతోందంటూ గగ్గోలు పెట్టి అధికారంలోకి వచ్చిన బీజేపీ అన్ని నిత్యవసర వస్తువుల ధరలను పెంచి సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేసిందని విమర్శించారు. ధరలు పెరగడం వల్ల అనేకమంది మహిళలు పోషకాహారం అందక జబ్బుల బారిన పడి మరణిస్తున్నారని ఆమె ఆవేదన వెలిబుచ్చారు .ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన మోడీ.. ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీ కరించారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో మహిళల హక్కుల పరిరక్షణతో పాటు, వారికి ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# పేదింటి మహాలక్ష్మిలకు వరంకల్యాణ లక్ష్మి పథకం: ఎమ్మెల్యే కె.పి వివేకానంద్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై 23 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులు, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... ఆడపిల్లల పెళ్లి పుట్టినింటి వారికి భారం కాకూడదని ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణ లక్ష్మీ -షాది ముబారక్ పథకాన్ని అర్హులైన ప్రతిఒక్కరవినియోగించుకోవాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఇంచార్జి మునిసిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ నరేందర్ రెడ్డి,కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.













# అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- పీఏసీ చైర్మన్, శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- డివిజన్లలో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ చర్చ

**కూకట్‌పల్లి, అక్టోబర్ 24, (నవభూమి ప్రతినిధి) :** అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని పీఏసీ చైర్మన్, శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గురువారం కూకట్ పల్లి జోన్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ని పీఏసీ చైర్మన్, శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మర్యాద పూర్వకంగా కలిశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్ పల్లి (పార్ట్), వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్ లలో నెలకొన్న పలు సమస్యలు, పలు అభివృద్ధి పనుల పై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ..శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్ పల్లి (పార్ట్), వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెల్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. వర్షాకాలంలో దెబ్బ తిన్న రోడ్ల ను



వెంటనే పునరుద్ధరించేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. చెరువుల సుందరికరణ, పార్క్ లు, స్మశాన వాటికలను అభివృద్ధి చేపట్టి, రోడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలన్నారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలన్నారు. ప్రగతి నగర్ నుండి జేఎన్టీయూ వరకు ఫ్లై ఓవర్ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి ఉపశమనం లభిస్తుందన్నారు. దీని పై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ సానుకూలంగా స్పందించారు.

# టీకాల ద్వారా పోలియోను నివారించవచ్చు

- మన భవిష్యత్‌ను కాపాడుకోవడంలి డాక్టర్ శ్రీనివాస్ కళ్యాణి , ప్రొఫెసర్ ఆఫ్ పిడియాట్రిక్స్ , కిడ్స్ క్లినిక్, హైదరాబాద్

**ఖైరతబాద్, అక్టోబరు 24 (నవభూమి ప్రతినిధి),** టీకాల ద్వారా పోలియోను నివారించడం : మన భవిష్యత్ ను కాపాడుకోవడం-డాక్టర్ శ్రీనివాస్ కళ్యాణి , ప్రొఫెసర్ ఆఫ్ పిడియాట్రిక్స్ , కిడ్స్ క్లినిక్, హైదరాబాద్ భారతదేశంలోని మేఘాలయలో ఇటీవల బయట పడిన పోలియో కేసు నేపథ్యంలో, ఈ ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా, పోలియోమైలిటిస్ వల్ల కలిగే నిరంతర ముప్పును గుర్తించడం చాలా అవసరం. పోలియో, ఒక తీవ్రమైన వైరల్ అంటువ్యాధి. ప్రధానంగా ఐదేళ్లలోపు పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఇది కోలుకోలేని పక్షవాతం మరియు కొన్ని సందర్భాల్లో మరణానికి దారితీస్తుంది. దశాబ్దాలుగా పురోగతి ఉన్నప్పటికీ, ఈ వ్యాధి ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా మాత్రం మిగిలిపోయింది, ముఖ్యంగా పోలియో రహిత భారతదేశం వంటి దేశాలలో ఇది మరలా రాకుండా నివారించడానికి అప్రమత్తంగా ఉండాలి.డాక్టర్ శ్రీనివాస్ కళ్యాణి , ప్రొఫెసర్ ఆఫ్ పిడియాట్రిక్స్ , కిడ్స్ క్లినిక్, హైదరాబాద్ వారు మాట్లాడుతూ,లి"పోలియో నిర్మూలన అనేది కమ్యూనిటీ నేతృత్వంలో సాధించిన విజయం. అయినప్పటికీ మనం విశ్రమించకూడదు. ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు కొనసాగించటం ద్వారా టీకాల ఆవశ్యకత, ఆరోగ్య పరీక్షల ప్రాధాన్యత తెలపాలి అని అన్నారు.భారతదేశం యొక్క 12-సంవత్సరాల పోలియో-రహిత విజయం ఒక అసాధారణ ప్రజారోగ్య విజయం, ఇది విస్తృతమైన రోగనిరోధక ప్రచార



ప్రయత్నాల ద్వారా సాధ్యమైంది. ఇదే విషయమై డాక్టర్ శ్రీనివాస్ వివరిస్తూ, "భారతదేశంలో పోలియో నిర్మూలించ బడినప్పటికీ, కొనసాగుతున్న ప్రభుత్వ విద్య చాలా ముఖ్యమైనది. చాలా మంది తల్లిదండ్రులు ఇప్పటికీ పోలియో యొక్క లక్షణాలను లేదా దీర్ఘకాలిక పరిణామాలను పూర్తిగా అర్థం చేసుకోలేరు. ఈ వ్యాధి తిరిగి రాకుండా చూసుకోవడానికి అవగాహన కీలకం" అని అన్నారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ అడ్వైజరీ కమిటీ ఆన్ వ్యాక్సిన్స్ అండ్ ఇమ్యునైజేషన్ ప్రాక్టీసెస్ ( . ఐ ఎ పి. ఆసీవిప్ ) సిఫార్సు చేయబడిన టీకా షెడ్యూల్‌ను ఖచ్చితంగా అనుసరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. ఇందులో నోటి ద్వారా పోలియో వ్యాక్సిన్ ( ఓ పి వి), 6, 10 మరియు 14 వారాలలో నిష్క్రియాత్మక పోలియో వ్యాక్సిన్ ( . ఐ పి వి), 16-18 నెలలలో మరియు మళ్లీ 4-6 సంవత్సరాలలో బూస్టర్‌లు వేయించాలి..

డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ,లి "పోలియోపై పోరాటం సమిష్టి చర్య యొక్క శక్తిని ప్రదర్శించింది. ఆరోగ్య కార్యకర్తల నుండి స్థానిక సంఘాల వరకు అందరూ తమ వంతు కీలక పాత్ర పోషించారు. ఈ విజయాన్ని నిలబెట్టుకోవడం కోసం వివిధ విభాగాల వ్యాప్తంగా సహకారాన్ని కొనసాగించడం కీలకం" అని అన్నారు.

# దుర్గం చెరువు గ్రామంలో పాఠశాల ప్రధాని గోడ కూలిపోయి సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు



**మోమిన్‌పేట అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి-** మోమిన్ పేట మండలంలోని దుర్గం చెరువు ప్రాథమి కొన్నత పాఠశాల కు ఉన్న ప్రహరీ గోడ కూలిపోయి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు ఆరోపిస్తున్నారు చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటే పాములు క్రింది కీటకాలు తేలు వంటివి వస్తున్నాయని ఉపాధ్యాయులు సైతం భయాందోళనలో గురి అవుతున్నారు గత ప్రభుత్వంలో పాఠశాల ప్రవారీ కూడా నిర్మాణానికి ప్రతిపాదన తయారు చేసిన ఇప్పటివరకు మంజూరు కాలేదు ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని విద్యాలయాళపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకై కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు గతంలో పనిచేసిన సర్పంచులు ఎంపీటీసీలు పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి దుస్థితి ఏర్పడిందని వారు ఆరోపిస్తున్నారు పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రవారీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను దుర్గం చెరువు గ్రామస్తులు కోరుతున్నారు

## చిత్రకారులను ఆదుకోవాలి



**హైదరాబాద్, అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి-** ప్రముఖ చిత్రకారుడు డి అనంతయ్య నూతనంగా నియమితులైన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావును మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు అనంతరం చిత్రలేఖన విభాగం గురించి పలు అంశాలను ఉపాధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లారు చిత్రకారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా డి అనంతయ్య మాట్లాడుతూ తెలుగు భాషా ప్రియుడు తెలుగు వర్సిటీకి ఉపాధ్యాక్షులుగా రావడం సంతోషాన్ని వ్యక్తం చేశారు వెలుదండ నిత్యానందరావు ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

## దుండిగల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

### పోలీసుల పనితీరుపై ఆగ్రహం, కేసులకు సంబంధించిన ఫైళ్లలకు సంబంధించిన ఫైళ్లను పరిశీలన





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24 :(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ పోలీసుస్టేషన్ లో పలు కేసులకు సంబంధించి నా ఫైల్స్ ను తనిఖీలు చేసి సిఐను యస్ఐలను ఇతర సిబ్బంది ని అడిగి పనితీతెలుసుకొన్నాడు.. పెండింగ్ లో ఉన్న కేసులను పరిశీలించి సత్వరంగా పరిష్కరించాలని సూచించారు అనంతరం పోలీసు స్టేషను ఆవరణలో సి.పి మొక్కలు నాటారు.మీడియా తో సి.పి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని,,ఒక వేళ ఎవరైనా సైబర్ నేరాల భాదితులు ఉంటే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్.1930 కి ఫోన్ చేస్తే రిజిస్టర్ అయిన వెంటనే వారికి తక్షణమే న్యాయం జరిగిలే చూస్తామని అన్నారు

## పాపయ్యయాదవ్ నగర్‌లో ఇరువర్గాల ఘర్షణ: స్తంభించిన వాహనం రాకపోకలు





**కుత్బుల్లాపూర్-నవభూమి:**బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి పాపయ్య యాదవ్ నగర్ రెయినో్బ స్కూల్ సమీపంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణపూర్తిగా స్తంభించిన ట్రాఫిక్వాహనదారులకుతీవ్ర అంతరాయం అంతరాయం.

## కాంగ్రెస్ పార్టీ గుడ్డి పాలనలో రైతుల బతుకు అస్తవ్యస్తం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్ కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** తెలంగాణ రాష్ట్ర జనాభాలో దాదాపు సగానికి పైగా వ్యవసాయం పై ఆధారపడిన రైతులు గత భారస పాలనలో పడ్డ కష్టాలను తమ రాజకీయ పెట్టుబడిగా చేసుకొని రైతు రుణమాఫీ, ఎకరానికి 7500 రైతు పెట్టుబడి సహాయం వంటి వాటి విషయంలో పూర్తిగా విఫలం అయిన రేవంత్ సర్కార్ రైతుల కష్టాలే పెట్టుబడిగా పండించిన పంటలకు 500 బోనస్ ఇస్తామన్న హామీ విషయంలో 15 రోజుల కింద మొదలైన కొనుగులు సెంటర్లు రైతుల కష్టాలను రెట్టింపు చేశాయి తప్పించి వారి కష్టార్జితానికి తగిన ప్రతిఫలం మాత్రం లభించడం లేదు అని, తెలంగాణ ఆర్థిక ముఖ చిత్రానికి జీవనాడి వంటి వ్యవసాయం పట్ల శీతకన్ను ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ చేతకాని ప్రభుత్వం తప్పుకోవాలని హెచ్చరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్ కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గురువారం ఘట్ కేసర్ మండలం ఎదులాబాద్, మాదారం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను సందర్శించి రైతులు పడుతున్న కష్టాలను విని బిజెపి పార్టీ తరపున పంట కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న అలసత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.







## సీఐ నర్సింహరాజుకు శుభాకాంక్షలు తెలిపిన కర్క నాగరాజు



**కూకట్‌పల్లి, అక్టోబర్ 24, (నవభూమి ప్రతినిధి) :** ఇటీవల బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా పదవి భాధ్యతలు చేపట్టిన టి. నరసింహారాజు ని హెచ్.ఎ.ల్, ఐ.యన్.టి.యు.సి యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్క నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబోకే ను అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కర్క నాగరాజు మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ముక్కు సూటిగా పనిచేస్తారని ఆశ భావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో ఐ.యన్.టి.యు.సి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటపతి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి కుతాడి కృష్ణా, ఆర్గనైసింగ్ సీక్రెటరీ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 24:( నవభూమి ప్రతినిధి)** వక్ఫ్ బోర్డు భూములు ఉన్నాయనే నెపంతో కుత్బుల్లాపూర్ లోని ఆగస్టు నెల నుంచి సర్వేనెంబర్ 55 నుంచి 226 ( 171 సర్వే నెంబర్లలో) రిజిస్ట్రేషన్ నిలిపివేశారు. దీంతో భూ లావాదేవీలు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి ఏర్పడింది. ఈ విషయమై రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డి ఐ జి మధుసూదన్ రెడ్డి, జిల్లా రిజిస్టర్ అశోక్ తో కలిసి సూరారం లోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వివరాలు సేకరించారు. తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

## శ్రీరామంనగర్‌లో బిజెపి సభ్యత్వ నమోదు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ %ూ% లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గారులి ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ నాయకులు పాల్గొన్నారు